రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 254 శనివారం 27-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


## జూబ్లీహిల్స్ బరిలో మాగంటి సునీత..



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికలో పోటీ చేసే తమ పార్టీ అభ్యర్థిని బీఆర్ఎస్ ఖరారు చేసింది. దివంగత సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీతను అభ్యర్థిగా నిలబెడుతున్నట్లు పార్టీ అధినేత కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు.మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీలో సీనియర్ నేతగా, నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందిన గోపీనాథ్ కుటుంబానికే ప్రాధాన్యత ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకత్వం నిర్ణయించింది.పార్టీకి, జూబ్లీహిల్స్ ప్రజలకు మాగంటి గోపీనాథ్ అందించిన సేవలను గౌరవిస్తూ, ఆయన భార్యకు టికెట్ కేటాయించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## జూబ్లీహిల్స్‌లో మనం భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశం: కేసీఆర్



హైదరాబాద్:త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అన్ని నివేదికలు పార్టీకి అనుకూలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తో పాటు పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని నివేదికలు సూచిస్తున్నాయని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి, ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు.

# 'స్థానికం'లో బీసీలకు 42% రిజర్వేషన్




హైదరాబాద్ : సుప్రీంకోర్టు విధించిన 50% సీలింగ్‌ను అనుసరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటివరకు బీసీలకు 23% రిజర్వేషన్లు అమలుచేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే కులగణన నిర్వహించి బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నవంబర్‌లో ఇంటింటి సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల) నిర్వహించింది. దీని ఆధారంగా రాష్ట్ర జనాభాలో బీసీలు 1,64,09,179 (46.25%), బీసీ ముస్లింలు 35,76,588 (10.08%), ఎస్సీలు 61,84,319 (17.43%), ఎస్టీలు 37,05,929 (10.45%), ఓసీ ముస్లింలు 8,80,424 (2.48%), ఇతర ఓసీలు 44,21,115 (13.31%) ఉన్నట్టు వెల్లడించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణ కోసం బూసాని వెంకటేశ్వర్లు నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఇంటింటి సర్వే గణాంకాలను అధ్యయనం చేసిన సదరు కమిషన్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.బూసాని కమిషన్ నివేదిక ఆధారంగా విద్య, ఉపాధి, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచేందుకు మార్చిలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆ తరువాత అసెంబ్లీలో బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించింది. ఆయా బిల్లులను గవర్నర్ ఆమోదం కోసం పంపగా అక్కడ

మిగతా 2లో

**'స్థానికం'లో బీసీలకు 42% రిజర్వేషన్**

**సుప్రీంకోర్టు విధించిన 50% సీలింగ్‌ను అనుసరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటివరకు బీసీలకు 23% రిజర్వేషన్లు అమలుచేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే కులగణన నిర్వహించి బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చింది.**

**'స్థానికం'లో బీసీలకు 42% రిజర్వేషన్ ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో.. మున్సిపాల్టీలు, పంచాయతీల్లో అమలుకు నిర్ణయం**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. పంచాయతీలు, మున్సిపాల్టీలు, అన్ని స్థానిక సంస్థల స్థానా ల్లో బీసీలకు 42% సీట్లను కేటాయిస్తూ బీసీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జి సెక్రటరీ జ్యోతిబుద్ధ ప్రకాశ్ శుక్రవారం జీవో-9 జారీచేశారు.**



## రాష్ట్ర డీజీపీగా శివధర్‌రెడ్డి..

రాష్ట్ర డీజీపీగా శివధర్‌రెడ్డి.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు ఉత్తర్వులు జారీచేశారు. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన శివధర్‌రెడ్డి.. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా కొనసాగుతున్నారు. అక్టోబర్ 1న రాష్ట్ర డీజీపీగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు ఉత్తర్వులు జారీచేశారు. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన శివధర్‌రెడ్డి.. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా కొనసాగుతున్నారు. అక్టోబర్ 1న రాష్ట్ర డీజీపీగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. శివధర్‌రెడ్డి వివిధ జిల్లాల ఎస్పీగా, ఇతర హోదాల్లో పనిచేస్తూ ప్రత్యేక గుర్తింపును పొందారు. ఆయన అందించిన విశేష సేవలకు గాను పలు అవార్డులు అయనను వరించాయి. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలోని తూలేకలాన్ ఆయన స్వగ్రామం. ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ పూర్తిచేసిన శివధర్‌రెడ్డి.. కొంతకాలం అడ్వకేట్‌గా ప్రాక్టీస్ కూడా చేశారు.తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియమితులయ్యారు. 1994 బ్యాచ్‌కి చెందిన ఆఫీసర్ శివధర్ రెడ్డి పేరును ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం తెలంగాణ ఇంటలిజెన్స్ ఛీఫ్ ఉన్న శివధర్.. అక్టోబర్ 1న బాధ్యతలు స్వీకరించబోతున్నారు. పోలీసు శాఖలో వివిధ విభాగాల్లో పని చేసిన శివధర్ రెడ్డి.. కెరీర్‌లో గ్యాలంట్రీ, పోలీస్, ప్రెసిడెంట్ మెడల్స్ అందుకున్నారు. ఆఫీసర్ శివధర్ రెడ్డి పేరును ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం తెలంగాణ ఇంటలిజెన్స్ ఛీఫ్ ఉన్న శివధర్.. అక్టోబర్ 1న బాధ్యతలు స్వీకరించబోతున్నారు. పోలీసు శాఖలో వివిధ విభాగాల్లో పని చేసిన శివధర్ రెడ్డి.. కెరీర్‌లో గ్యాలంట్రీ, పోలీస్, ప్రెసిడెంట్ మెడల్స్ అందుకున్నారు. అంతేకాదు ఐక్యరాజ్యస సమితి శాంతిపరిరక్షణ వింగ్‌లోనూ పనిచేశారు.రంగారెడ్డి జిల్లా

మిగతా 2లో




2లో

## మెట్రో ఆస్తులపై రేవంత్ కన్ను..

- వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- మొత్తం 2.47 లక్షల మంది కార్మికులకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకం

## సింగరేణి సహా కోల్ ఇండియా కార్మికులకు రూ. 1,03,000 పనితీరు ఆధారిత ప్రోత్సాహకం



సింగరేణి ఉద్యోగులకు కోల్ ఇండియా దసరా బోనస్‌ను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల్లోని 2.09 లక్షల మంది కార్మికులు, సింగరేణి కాలరీస్‌లోని 38,000 మంది కార్మికుల కృషికి గుర్తింపుగా ఒక్కొక్కరికి రూ. 1,03,000 చొప్పున పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు కిషన్ రెడ్డి శుక్రవారం వెల్లడించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. తమ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఇందులో ఉద్యోగుల బీమా కవరేజీని రూ. 1 కోటికి పెంచడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచామని తెలిపారు. ఉద్యోగులు ఎలాంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం

మిగతా 2లో



2

## భారీ వర్షం.. స్తంభించిన జనజీవనం



2

## రేవంత్ స్పందించకుంటే సమాధి అవుతా

దిన పత్రిక తొలి సమయం

శనివారం 27 సెప్టెంబర్ 2025

# 'స్థానికం'లో బీసీలకు 42% రిజర్వేషన్

పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత ఆగస్టులోనే మరోసారి అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసింది. తాజాగా రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 243-డీ(6), 243-టీ(6) ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న అధికారాన్ని వినియోగించి తాజాగా తెలంగాణ సర్కారు బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేసింది. పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలు ఆ దిశగా రిజర్వేషన్ల అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. బీసీల రిజర్వేషన్ పెంపుపై బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, కమిషన్ సభ్యులు, పలువురు బీసీ సంఘాల నేతలు హర్షం వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే ఆధారంగా 42% రిజర్వేషన్లు నిర్ణయించబడ్డాయి.

ఆర్టికల్స్ 40, 243%ఱ, 243ు%తో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలులోకి రాబోయే ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా నిలిచింది. ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది.

# రాష్ట్ర డీజీపీగా శివధర్‌రెడ్డి.

ఇబ్రహీంపట్నం మండలం తూలే కలాన్ (పెద్దతుండ్ల) గ్రామానికి చెందిన వ్యక్తి శివధర్‌రెడ్డి. ప్రైమరీ స్కూల్ నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్ లో చదువుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి %ూూదీ% పూర్తి చేసి కొంతకాలం అడ్వకేట్‌గా ప్రాక్టీస్ కూడా చేశారు. ఆ తర్వాత సివిల్ సర్వీసెస్ క్లియర్ చేసి 1994 లో ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో %ూూూ%గా విశాఖపట్నంలోని అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లిలోనూ పనిచేశారు. గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్ గా, బెల్లంపల్లి, ఆదిలాబాద్, నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగానూ పనిచేశారు. %ూూ%గా, %ఱ×+ ూ×దీ%గా మావోయిస్టుల అణిచివేతలో ఆయనది కీలకపాత్ర. 2014-2016 మధ్య తెలంగాణకి మొదటి ఇంటలిజెన్స్ చీఫ్‌గా కూడా ఆయనే పనిచేశారు. 2016లో మోస్ట్ వాంటెడ్ నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్ ప్లాన్ చేసింది కూడా శివధర్ రెడ్డే. ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో పనిచేశారు. 2007లో మక్కా మసీదులో బాంబు పేలుళ్లు, పోలీసు కాల్పులలో 14 మంది చనిపోయిన సంఘటన తర్వాత హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగా శివధర్ రెడ్డిని నియమించింది ప్రభుత్వం. అత్యంత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన ఆ సమయంలో రాత్రి పగలు శ్రమించి, అన్ని వర్గాల ప్రజలలో ధైర్యం నింపి శాంతి భద్రతలను సమర్థంగా కాపాడిన వ్యక్తిగా శివధర్ రెడ్డికి మంచి పేరు ఉంది.

విశాఖపట్నం పోలీస్ కమిషనర్ గా పనిచేసిన సమయంలో రోడ్ భద్రత కోసం %ూతీతీఅజవ ూశ్రీఅజవ% క్యాంపెయిన్ నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా పనిచేసిన శివధర్ రెడ్డి.. పర్సనల్ వింగ్ లో ఐజి, అడిషనల్ డీజీ పని చేశారు. అడిషనల్ డీజీపీ రోడ్ సేఫ్టీ గాను అనుభవం. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంటెలిజెన్స్ చీఫ్ గా మళ్ళీ శివధర్ రెడ్డిని నియమించింది ప్రభుత్వం. 2024లో డీజీపీ ర్యాంక్‌కి ప్రమోట్ చేసింది. కెరీర్‌లో ఇప్పటికి గ్యాలంట్రీ మెడల్, పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్, ఐక్యరాజ్యసమితి మెడల్ సహా అనేక అవార్డులు అందుకున్నారు శివధర్ రెడ్డి.

1994లో సివిల్ సర్వీసెస్ సాధించి ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశం పొందారు.

శివధర్‌రెడ్డి ప్రొఫైల్

శివధర్‌రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెద్దతుండ్ల) గ్రామం

హైదరాబాద్ నగర పరిధిలోనే ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం

ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి..

కొంతకాలం అడ్వకేట్‌గా ప్రాక్టీస్

1994లో సివిల్ సర్వీసెస్ ఉద్యోగం సాధించి ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశం

2014-16 వరకు రాష్ట్రానికి మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు

2016లో నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్ ప్లాన్

గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్‌గా విధులు

బెల్లంపల్లి, ఆదిలాబాద్, నల్లగొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగా సేవలు

జిల్లాల ఎస్పీగా, డీఐజీ (ఎస్ఐబీ)గా మావోయిస్టుల అణచివేతలో శివధర్‌రెడ్డి కీలక పాత్ర

2007లో మక్కా మసీదు బాంబు పేలుళ్లు, పోలీసు కాల్పుల్లో 14 మంది మృతి తర్వాత హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా శివధర్‌రెడ్డిని నియామకం

అత్యంత ఉద్రిక్త పరిస్థితుల్లో శాంతిభద్రతలను సమర్థంగా నిర్వహించడంలో కీలక పాత్ర

2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియామకం

గ్యాలంట్రీ మెడల్, పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్, ఐక్యరాజ్యసమితి మెడల్ సహా అనేక అవార్డులు

# సింగరేణి సహా కోల్ ఇండియా కార్మికులకు రూ. 1,03,000 పనితీరు ఆధారిత ప్రోత్సాహకం

సింగరేణి ఉద్యోగులకు కోల్ ఇండియా దసరా బోనస్‌ను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల్లోని 2.09 లక్షల మంది కార్మికులు, సింగరేణి కాలరీస్‌లోని 38,000 మంది కార్మికుల కృషికి గుర్తింపుగా ఒక్కొక్కరికి రూ. 1,03,000 చొప్పున పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు కిషన్ రెడ్డి శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. తమ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఇందులో ఉద్యోగుల బీమా కవరేజీని రూ. 1 కోటికి పెంచడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచామని తెలిపారు. ఉద్యోగులు ఎలాంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శాశ్వత ఉద్యోగులు కానివారికి కూడా బీమా రక్షణ కల్పించామని చెప్పారు. తమ నిర్ణయాలు ఉద్యోగుల సమగ్ర సంక్షేమం వైపు ఒక ముందడుగు అని కిషన్ రెడ్డి అభివర్ణించారు. ఎక్స్‌గ్రేషియాను కూడా రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థలలో సీఎండీ నుంచి కార్మికుడి వరకు అందరికీ డ్రెస్ కోడ్ తీసుకువచ్చామని తెలిపారు. పండుగ సమయంలో ప్రభుత్వం ప్రకటించిన ఈ పనితీరు ప్రోత్సాహకం ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం, మార్గనిర్దేశనం తమకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. కోల్ ఇండియా పరివార్ భారతదేశం యొక్క బలాన్ని నిరూపించిందని ఆయన కొనియాడారు. కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నరేంద్ర మోదీ 'సంస్కరణ, పనితీరు, పరివర్తన' అనే మంత్రం బొగ్గు రంగాన్ని సరికొత్త సంకల్పంతో ముందుకు తీసుకు వెళ్లడానికి ఊతమిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# మెట్రో ఆస్తులపై రేవంత్ కన్ను..

సీఎం వేధించడంతోనే మెట్రో నుంచి ఎల్‌అండ్‌టీ ఔట్

మేడిగడ్డ బరాజ్ విషయంలో బీఆర్ఎస్‌ను బద్నాం చేసే కుట్రలో భాగం కానందుకే ఆ సంస్థపై సీఎం పగబట్టారు

ఎయిర్‌పోర్ట్ మెట్రో రద్దు నుంచే.. నానా రకాలుగా కక్ష

రేవంత్ ప్రతి సీమ్ వెనుక ఒక సామ్ దాగి ఉంటుంది

మేం సృష్టించిన 20 వేల కోట్ల ఆస్తిని మీ చేతిలో పెడితే, మీరు 15 వేల కోట్ల అప్పును ప్రజలపై రుద్దితే ఊరుకోం

సీఎంకు బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక

కరోనా కష్టకాలాన్ని కూడా ఎదురొన్న ఎల్‌అండ్‌టీ సంస్థ ఇప్పుడు ఎందుకు వెళ్లి పోయింది? పెట్టుబడులకు స్వర్గధామంగా ఉన్న తెలంగాణకు ఇది ఒక మాయని మచ్చ. ఫ్రీబస్ వల్ల మెట్రోకు జరుగుతున్న నష్టం గురించి మాట్లాడినందుకు.. స్వయానా ముఖ్యమంత్రే ఎల్‌అండ్‌టీ సీఎఫ్‌వోను జైల్లో వేయండని చెప్పిన అన్నరు. ఇంత బహిరంగంగా బెదిరింపా? ఇంత అరాచకమా? తప్పులు ఎత్తి చూపితే జైల్లో వేస్తరా? -కేటీఆర్: హైదరాబాద్ మెట్రో నుంచి ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ గెంటివేత వెనుక 280 ఎకరాల భారీ భూ కుంభకోణం దాగి ఉన్నదని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆరోపించారు. మెట్రోకు కేటాయించిన భూములు, మాల్స్‌పై సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన అనుచరుల కన్నుపడిందని, వాటిని కాజేయడానికే ఎల్‌అండ్‌టీ సంస్థను కక్షగట్టి వేధించి తప్పుకొనేలా చేశారని విమర్శించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ బాధ్యతారాహిత్య, అనాలోచిత చర్యలతో రాష్ట్ర ప్రజలపై ఒకరోజే ఏకంగా రూ.15 వేల కోట్ల అప్పుల భారం పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి ఏం చేసినా దాని వెనుక ఒక సీమ్, ఒక సామ్ ఉంటుందని ఆరోపించారు. సబ్ కమిటీ కూడా వేయలేదని, క్యాబినెట్‌లో చర్చించలేదని తెలిపారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. తాము రూ.20 వేల కోట్ల ఆస్తిని సృష్టించి చేతిలో పెడితే సీఎం రేవంత్‌రెడ్డి రూ.15 వేల కోట్ల అప్పును ప్రజలపై రుద్దడాన్ని చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, జీవన్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, పార్టీ నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఎల్‌అండ్‌టీ సంస్థ నిష్క్రమణ వెనుక ఉన్న కుట్రలు, ప్రభుత్వ వైఫల్యాలను పూసగుచ్చినట్టు వివరించారు. కోచ్‌లు సరిపోనంతగా అభివృద్ధి చేశాం ముఖ్యమంత్రి వ్యక్తిగత కక్ష సాధింపు, అహంకారపూరిత, నియంతృత్వ పోకడల కారణంగానే ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ హైదరాబాద్ మెట్రో నుంచి అర్ధాంతరంగా వైదొగాల్సి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. మేడిగడ్డ విషయంలో బీఆర్ఎస్‌ను బద్నాం చేసే అవకాశం ఇవ్వకుండా, తామే ఫ్రీగా మరమ్మతులు చేస్తామని ఎల్‌అండ్‌టీ సంస్థ ముందుకురావడమే రేవంత్‌రెడ్డికి కంటగింపుగా మారిందని, అప్పటి నుంచే ఆ సంస్థపై కక్షగట్టి వేధించి రాష్ట్రం విడిచి వెళ్లిపోయేలా చేశారని మండిపడ్డారు. '2014లో మేము అధికారంలోకి వచ్చే నాటికి మెట్రో పనులు కేవలం 20-25 శాతం మాత్రమే పూర్తయ్యాయి. రాష్ట్ర విభజనతో రైడర్ షిప్ తగ్గుతుందని ఎల్‌అండ్‌టీ సంస్థ ఆందోళన చెందితే స్వయంగా కేసీఆర్ వారికి ధైర్యం చెప్పారు. ప్రజా రవాణా ప్రాముఖ్యత తెలిసిన వ్యక్తిగా, హైదరాబాద్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని భరోసా ఇచ్చి పనులను పరుగులు పెట్టించారు. కేవలం మూడేండ్లలోనే 2017 నవంబర్ 29న ప్రధాని మోదీ చేతుల మీదుగా మొదటి దశను ప్రారంభించాం. కరోనా కష్టకాలంలోనూ సంస్థ నష్టాల్లో ఉన్నదని భయపడితే కేసీఆర్ మరోసారి అండగా నిలిచారు. రూ.3,000 కోట్ల వడ్డీలేని రుణం (సాఫ్ట్ లోన్) మంజూరు చేసి, అందులో 900 కోట్లు విడుదల చేసి మెట్రోను కాపాడారు. మా ప్రభుత్వ హయాంలో రోజుకు 5 లక్షల మంది ప్రయాణించే స్థాయికి, పీక్ అవర్స్‌లో కోచ్‌లు సరిపోనంతగా మెట్రోను అభివృద్ధి చేశాం. 69 కిలోమీటర్ల లైన్ పూర్తిచేసి, దేశంలోనే ఢిల్లీ తర్వాత రెండో అతిపెద్ద మెట్రో నెట్‌వర్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాం. కాంగ్రెస్ హయాంలో ఆవాస హోటల్ వరకే ఉన్న మెట్రోలైన్‌ను, లక్షలాది ఐటీ ఉద్యోగులు పనిచేసే మైండ్‌స్పేస్ వరకు పొడిగించి, సైవాక్‌లు నిర్మించి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాం' అని కేటీఆర్ వివరించారు. హైదరాబాద్ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని 400 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు ప్రణాళికలు రచించినట్టు కేటీఆర్ చెప్పారు. 'మేము అధికారం నుంచి దిగిపోయే నాటికే 400 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు ప్రణాళికలు రచించాం. ఓఆర్ఆర్ చుట్టూ 160 కి.మీ., భువనగిరి, సంగారెడ్డి, షాద్‌నగర్, కడ్తాల్ వరకు విస్తరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపాం. అత్యంత కీలకమైన మైండ్ స్పేస్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోకు టెండర్లు పూర్తిచేసి, కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన కూడా చేయించాం. భూసేకరణ అవసరం లేకుండా, పిల్లర్లు లేకుండా భూమ్మీదనే నిర్మించేలా దీనిని డిజైన్ చేశాం. కానీ, రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే తీసుకున్న మొదటి అనాలోచిత నిర్ణయం ఎయిర్‌పోర్ట్ మెట్రో రద్దు. నా భూములు ఉన్నాయని, బీఆర్ఎస్ నేతలకు లబ్ధి చేకూరుతుందని పిచ్చిపిచ్చి ఆరోపణలతో ప్రాజెక్టును రద్దుచేసి ఎల్‌అండ్‌టీపై మొదటి దెబ్బ వేశారు. అప్పటి నుంచే సీఎంకు, ఆ సంస్థకు మధ్య పంచాయితీ మొదలైంది' అని కేటీఆర్ తెలిపారు. పెట్టుబడులకు స్వర్గధామమైన తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక ప్రతిష్ఠాత్మక సంస్థ ఎందుకు పారిపోయిందో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్‌చేశారు. 'మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వంపై ఒక రూపాయి భారం పడకుండా తమ సొంత ఖర్చులతో రిపేర్ చేస్తామని ఎల్‌అండ్‌టీ సంస్థ ముందుకొచ్చింది. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అని బద్నాం చేద్దామనుకున్న రేవంత్‌రెడ్డి ప్రచారానికి ఇది గండికొట్టింది. తమ రాజకీయ లబ్ధికి ఎల్‌అండ్‌టీ సహకరించలేదనే కోపంతో సీఎం ఆ సంస్థపై పగబట్టారు. అకడి నుంచి ఎయిర్‌పోర్ట్ మెట్రో వరకు ప్రతి విషయంలో ఆ సంస్థను వెంటాడి, వేధించారు. నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో టెండర్ వేసిన ఎల్‌అండ్‌టీకి క్వాలిఫికేషన్ లేదని చెప్పి, తన అనుచరుడైన బాంబులేటి శ్రీనివాస్‌రెడ్డి సంస్థకు పనులు కట్టబెట్టారు. మేడిగడ్డ కూలిపోయిందని చెప్పకుంటే బ్లాక్ లిస్టులో పెడతా? అని బెదిరించారు.

## భారీ వర్షం.. స్తంభించిన జనజీవనం

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. గురువారం రాత్రి మొదలైన వాన.. శుక్రవారం రాత్రి వరకు పడుతూనే ఉన్నది. సంగారెడ్డి, పటాన్‌చెరు, ఆందోల్ నియోజకవర్గాల్లో వాన దంచికొట్టింది. భారీ వర్షాలతో జనజీవనం స్తంభించింది. వందలాది ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. సంగారెడ్డి, పటాన్‌చెరు పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. 65వ నంబర్ జాతీ య రహదారిపైకి వరద చేరింది. పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. చెరువులు, కుంటలు జలమయమయ్యాయి. సింగూరు ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. పదిగేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. శనివారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా పుల్కల్ మండలంలో 10.1 సెం.మీ వర్షం కురిసింది. సిద్దిపేట జిల్లా కొండపోచమ్మసాగర్ సందర్శనను నిషేధిస్తూ పోలీసులు ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు.

జయశంకర్‌భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లిలోని మేడిగడ్డ బరాజ్‌కు వరద పోటెత్తుతున్నది. గురువారం బరాజ్ ఇన్‌ఫ్లో 7,09,850 క్యూసెక్కులు కాగా, శుక్రవారం 8,35,800 క్యూసెక్కులకు పెరిగింది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెంలోని సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి వరద ఉద యం నుంచి పెరుగుతూ సాయంత్రానికి తగ్గుముఖం పట్టింది. శుక్రవారం ఎగువ నుంచి 7,84,920 క్యూసెక్కుల వరద వచ్చినట్టు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బరాజ్ మొత్తం 59 గేట్లను ఎత్తి వచ్చిన నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో శ్రీరామ్‌సాగర్‌తోపాటు ఛత్తీస్‌గఢ్ నుంచి అధికంగా వరద వచ్చి గోదావరిలో చేరుతున్నది. దీంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం శుక్రవారం సాయంత్రానికి 45 అడుగులకు చేరింది. గురువారం అర్ధరాత్రి 35.90 అడుగులున్న నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 44.80 అడుగులకు చేరింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక డైవర్షన్ రోడ్డుపైకి వరద చేరింది. భద్రాచలం- చర్ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువన భారీ వర్షాలతో ప్రాజెక్టులకు వరద కొనసాగుతున్నది. శుక్రవారం జూరాల ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 2,41,000 క్యూసెక్కుల వదర రాగా 35 గేట్లు ఎత్తి దిగువకు 2,40,450 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. టీబీ డ్యామ్‌కు ఇన్‌ఫ్లో 14,048 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 13,792 క్యూసెక్కులు నమోదైంది. ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో 17,100 క్యూసెక్కులు ఉండగా, ప్రధాన కాల్వకు 579 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దిగువన సుంకేశుల బరాజ్‌కు 16,521 క్యూసెక్కుల నీరు చేరుతున్నది. శ్రీశైలం జలాశయానికి ఇన్‌ఫ్లో 3,53,577 క్యూసెక్కులు రాగా ఎనిమిది క్రస్ట్‌గేట్లను పది అడుగుల మేర ఎత్తి 2,15,424 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

ఆంధ్రాప్రాంతానికి చెందిన పశువుల కాపరులు తమ గోవులను మేత కోసం తెలంగాణకు తరలిస్తున్న క్రమంలో శుక్రవారం చందంపేట మండలంలో నాగార్జునసాగర్ వెనుకజలాలను దాటించారు. శ్రీశైలం అటవీ ప్రాంతం దాటుకొని తెలంగాణలోకి ప్రవేశించాలంటే 150 కి.మీ. మేర రావాల్సి ఉన్నది. దీంతో 2 కి.మీ. మేర కృష్ణాజలాలను దాటిస్తే చుట్టూ తిరగాల్సిన పని ఉండదని భావించిన పశువుల కాపరులు తమ గోవులను నాగార్జునసాగర్ వెనుకజలాల నుంచి నల్లగొండ జిల్లాలోని ఏలేశ్వరం గుట్టకు తరలించారు. భారీ వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం బెగ్లూర్‌లో ఇంటిగోడ కూలి మంద లక్ష్మి(42)మృతి చెం దింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి గ్రామానికి చెందిన మంద దుర్గయ్య ఇంటిగోడ శుక్రవారం తెల్లవారుజామున కూలింది. పక్షవాతంతో కొన్నేళ్లుగా మంచానికే పరిమితమైన దుర్గయ్య భార్య లక్ష్మి తలపై గోడ పడడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. దుర్గయ్యకు తీవ్ర గాయాలయ్యాయి.

మధ్యలోనే మృతి..కుమ్రంభీం జిల్లా కెరమెరి మండలం జన్కాపూర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వృద్ధుడిని దవాఖానకు తీసుకెళ్లేందుకు వాగు దాటిస్తుండగా మధ్యలో మృతి చెందాడు. గ్రామానికి చెందిన భికునాయక్(78)కు గురువారం ఛాతి లో నొప్పి రావడంతో దవాఖానకు తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకున్నది.

## రేవంత్ స్పందించకుంటే సమాధి అవుతా

హైదరాబాద్: తానిచ్చిన వినతిపై 21 నెలలైనా సీఎం రేవంత్ స్పందించడం లేదని, ఈ జాప్యమే తన చావు కు దారితీస్తుందేమోనని మాజీ డీఎస్పీ నళిని ఆందోళన వ్యక్తంచేశారు. ఆ రిపోర్టుపై సీఎం ఎటూ తేల్చకుంటే సజీవ సమాధి అవుతానని హెచ్చరించారు. మరణ వాంగ్మూలం పేరిట శుక్రవారం ఆమె మరో సంచలన లేఖ ను విడుదల చేశారు. తన దుస్థితికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమ ని ఆరోపించారు. తనను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయ డం, వెంటాడి వేటాడటమే తన సమస్యకు మూలకారణమని తెలిపారు. ఇప్పటి కాంగ్రెస్ సర్కార్‌కు తానిచ్చిన ఓ రిపోర్టుపై 21 నెలలైన చర్యలు తీసుకోకుండా జాప్యం చేయడం మరో కారణమని పేర్కొన్నారు. ఇదే జాప్యం తన చావుకు దారితీస్తుందేమోనని ఆవేదన వ్యక్తంచేశారు. తన విషయాన్ని ఎటూ తేల్చకపోతే సజీవ సమాధి అవుతానని హెచ్చరించారు.

## ఆదాయం కోసం సర్కార్ అడ్డదారులు



ఆదాయం పెంచుకునేందుకు రేవంత్‌రెడ్డి సర్కార్ అడ్డదారులు తొక్కుతున్నదని, ఆయన పాలనలో ప్రజలపై పన్నుల భారం పెరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. 6 గ్యారెంటీలు, 420 హామీల అమలు ఊసే లేదని, కానీ, మద్యం ద్వారా ఆదాయం రెట్టింపు చేసుకునే దిశగా కొత్త పాలసీ తెచ్చారని శుక్రవారం ఎక్స్ వేదికగా ఆయన మండిపడ్డారు. కేసీఆర్ తెచ్చిన పథకాలకు కోతలు విధించి, ప్రజలకు పన్నుల వాతలు తప్ప.. ఈ 22 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. ఇప్పటికే మద్యం ధరలను ఇష్టానుసారంగా పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆదాయాన్ని మరింత పెంచుకునేందుకు కొత్త పాలసీని తెచ్చిందని ధ్వజమెత్తారు. %ఇపుడు మద్యం షాపుల దరఖాస్తు ఫీజును ఏకంగా రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచడమేమిటని ప్రశ్నించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి రాగానే మోసపు పనులతో ప్రజలను దగా చేస్తున్నారని విమర్శించారు. బెల్ట్ షాపులు ఎత్తివేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఆ హామీని తుంగలో తొకి ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారేలా చేస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజలకు మద్యం తాగించడం, ఖజానా నింపుకోవడం అనే విధానాన్ని రేవంత్‌రెడ్డి సర్కార్ పాటిస్తున్నదని, అందుకోసం అన్నిరకాల మద్యంపై ధరలు పెంచిందని విమర్శించారు. మద్యం అమ్మకాలు టార్గెట్ రీచ్ కాలేదంటూ అధికారులకు మెమోలు ఇచ్చిన ఘనత ఈ రేవంత్ సరారుదేనని తెలిపారు. ఊరుకో మైక్రో బ్రూవరీ తెచ్చి, తాగుబోతుల తెలంగాణగా చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని నిలదీశారు. అడ్డదారులు తొకడం, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడటం రేవంత్‌రెడ్డికి అలవాటుగా మారిందని విమర్శించారు. కోఠి ఈఎన్‌టీ దవాఖాన నాలాకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో 'బ్లాక్‌ఫంగస్' వంటి మహమ్మారికి అద్భుతంగా సేవలు అందించిన దవాఖాన పరిస్థితి.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అధ్వానంగా తయారైందని మండిపడ్డారు. దవాఖాన నాలాకు మరమ్మతులు చేయకపోవడంతో భారీ వర్షం పడిన ప్రతిసారీ రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించి దవాఖానలోకి వరద రాకుండా చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## త్వరలోనే గాజాపై ఒప్పందం: ట్రంప్

గాజాలో కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు ఒక కీలక ఒప్పందం త్వరలోనే కుదరబోతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. బందీలను తిరిగి తీసుకురావడం, యుద్ధానికి ముగింపు పెట్టడం వంటి అంశాలు ఈ ఒప్పందంలో భాగంగా ఉంటాయని తెలిపారు. న్యూయార్క్‌లో నిర్వహించనున్న రైడర్ కప్ గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనడానికి బయలుదేరే ముందు, వైట్‌హౌస్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "గాజాపై ఒక ఒప్పందం కుదిరే దిశగా ఉన్నాం. ఇది బందీలను తిరిగి తీసుకురావడమే కాదు, యుద్ధానికి ముగింపు కలిగించే ఒప్పందంగా మారుతుంది," అని ఆయన పేర్కొన్నారు. అయితే, ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో, అమెరికా ప్రభుత్వం పశ్చిమాసియాలో శాంతి సాధన కోసం రూపొందించిన 21-పాయింట్ల ప్రణాళికను ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ, ఖతర్, ఈజిప్ట్, జోర్డాన్, తుర్కియే, ఇండోనేసియా, పాకిస్థాన్ వంటి దేశాలకు పంపినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాట్లాడుతూ.. హమాస్‌పై చేపట్టిన సైనిక ఆపరేషన్‌ను తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. "పాశ్చాత్య దేశాల ఒత్తిడి వల్ల కొందరు పాలస్తీనాను దేశంగా గుర్తించినా, ఇజ్రాయెల్ మాత్రం వెనక్కి తగ్గదు," అని ఆయన తేల్చి చెప్పారు. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

దిన పత్రిక
తొలి సమయం
శనివారం 27 సెప్టెంబర్ 2025

# సరైన పోషకహారం తో క్షయ అంతం




తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 26:కురవి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి గ్రాస్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారం తో 52 మంది క్షయ వ్యాధి గ్రాస్థులకు పోషకహర కిట్లను అందించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యధికారి డా. విరజిత అధ్యక్షతన జరిగిన సమావేశం లోజిల్లా క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా. విజయ్ కుమార్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ డా. నెహ్రూ నాయక్ మాట్లాడుతూ క్రమం తప్పకుండ మందులు వాడితే టీబీ ని జయించవచ్చని అని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ వరప్రసాద్ మాట్లాడుతూ క్రమం తప్పని మందుల తో పాటుగా మంచి ఆహారం తీసుకుంటే టీబీ ని అంతం చెయ్యవచ్చు పంపిణీ చేసిన ఆహార సక్రమంగా ఉపయోగించుకోవాలని చూచించారు. పేదల ఆరోగ్యం కోసం సమాజ సంక్షేమం కోసం రెడ్ క్రాస్ సొసైటీ సహకారం అందించటం లో ముందు ఉంటుందనితెలిపారు కార్యక్రమం లో తహసీల్దార్ విజయ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ స్టేట్ మెంబెర్ రవిచంద్ర రెడ్డి, ట్రేసురర్ వెంకట్ రెడ్డి సభ్యులు వెంకన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ ఆఫీసర్ బిక్షపతి, హెల్త్ ఆఫీసర్ గౌస్, అనిల్, క్షయ వ్యాధి సిబ్బంది నీలిమ, అశోక్, రాకేష్, జయరాం, అక్బర్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ లు పాల్గొన్నారు.

# " పూలే- అంబేద్కర్ భావజాల వ్యాప్తి బాధ్యత ఉపాధ్యాయులదే "



### జయరాజు

### ప్రముఖ కవి రచయిత, ప్రజా వాగ్గే య కారుడు



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 26 :స్థానిక ఎస్వీఎం ఫంక్షన్ హాల్ మహబూబాబాద్ యందు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో, చాగంటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో, దళిత రత్న, అంబేద్కర్ వాది, సామాజిక ఉద్యమ నేత, ప్రభుత్వ ఉపాధ్యాయుడు పార్నందిరామయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జయరాజ్ ప్రముఖ కవీ రచయిత మాట్లాడుతు పూలే అంబేద్కర్ భావజాల వ్యాప్తి చేయడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సమాజం చైతన్యము కావాలంటే పూలే అంబేద్కర్ భావజాలం మాత్రమే

బహుజన వర్గాల ను కు రక్షిస్తుందని పేర్కొన్నారు. పార్నంది రామన్న బహుజన ఉద్యమాలు, అంబేద్కర్ బా వ చాలా వ్యాప్తిలో విశేష కృషి చేసినారని, ఉపాధ్యాయుడిగా వేలాది మంది విద్యార్థులను మంచి విద్యార్థులుగా తీర్చడానికి కృషి చేసినారని పేర్కొన్నారు.

పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి గౌరవ అతిథి లు గా గంట సంజీవరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కేసముద్రం, గణపురపు అంజయ్య మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, డాక్టర్ చింత రమేష్, డి సి హెచ్ , మైస శ్రీనివాస్ మాజీ ప్రధాన కార్యదర్శి టిపిటిఎఫ్, డాక్టర్ అంబరీష, రిటైర్డ్ డిఎం అండ్ హెచ్ ఓ, సంక బద్రి నారాయణ మాజీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, పి ఆర్ టి యు , వీరు నాయక్ రాష్ట్ర అధ్యక్షులు టి టి ఎస్ టి టి ఎఫ్ , మందుల శ్రీరాములు బానోత్ కిషన్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, మిరియాల సతీష్ రెడ్డి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, %దీ% రమేష్ టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, హరి నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ కార్యదర్శి, భీమా నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సోమవారపు వీరస్వామి, మెఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలగం వీరస్వామి, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ బాధ్యులు పల్లె రాములు, జి నాగయ్య , ఏ కృష్ణయ్య , ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరస్వామి, డి భద్రు, నాయకులు డి మహేందర్, కె శ్రీనివాస్, దేవ్ సింగ్, ఎం వెంకన్న, జె యాకయ్య, ఎం శ్రీనివాస్ పిఆర్టియు మండల అధ్యక్షులు రాంజీ నాయక్, డిటిఎఫ్ బాధ్యులు ఉపేందర్ రెడ్డి మరియు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 26. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఇల్లందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఉద్యమ రథసారథి టిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో, జగదంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచాన్ని చాటి చెప్పిన నిప్పుకనిక మన తెలంగాణ చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఇదే మా నమస్సుమాంజలి. ఈ కార్యక్రమంలోటీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్,బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు టౌన్ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ. భాహుసింగ్, మండల ఉపాధ్యక్షులు డేరంగుల పోశం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్, మరియు యువజన నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మూసారాంబాగ్ బ్రిడ్జి మీద నుంచి మూసీ ప్రవాహం.. బ్రిడ్జి మూసివేత

**ఉస్మాన్ సాగర్ నిండడంతో దిగువకు నీటి విడుదల**

**బ్రిడ్జి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీసులు**

**దిల్‌సుఖ్ నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి వైపు మళ్లింపు**

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కారణంగా మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి మూసీ వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహనాల రాకపోకలను నిలిపివేశారు.ఉస్మాన్ సాగర్ పూర్తిగా నిండిపోవడంతో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీనితో మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద రోడ్డుపై నుంచి నీరు ప్రవహిస్తోంది. కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. దిల్‌సుఖ్ నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి వైపు మళ్లిస్తున్నారు.నగరంలో కురిసిన భారీ వర్షానికి నగరవాసులు తడిసి ముద్దయ్యారు. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లేవారు, పనుల కోసం బయటకు వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బేగంబజార్, కోఠి, నాంపల్లి, హిమయత్ నగర్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, సికింద్రాబాద్ మొదలైన ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లోకి భారీగా వరద నీరు చేరుతోంది. వరద నీరు గంట గంటకు పెరుగుతుండటంతో రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీ నదిలోకి నీటిని విడుదల చేస్తున్నారు. దీనితో పురానాపూల్, చాదర్ ఘాట్, మూసారాంబాగ్ వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## ధనలక్ష్మీ అవతారంలో వాసవి మాత దర్శనం





తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 26 రూ.1,11,11,1111లతో విశేష అలంకరణపెబ్బేరు : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అయిదో రోజైన శుక్రవారం శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు రూ.1,11,11,1111(అక్షరాల కోటి పదకొండు లక్షల పదకొండు వేల పదకొండు వందల పదకొండు రూపాయలు)లతో ధనలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేష అలంకరణలో అమ్మవారు దేదివ్యమానంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం అందులోనూ ధనలక్ష్మీ అవతారం, ప్రత్యేక అలంకరణ ఉండటంతో ఆలయానికి భక్తుల తాకిడి సైతం అధకంగానే ఉంది. ఆలయ అర్చకులు దంపతులతో ప్రత్యేక పూజలు చేయించారు. పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు, చిన్నారులు ఉత్సవమూర్తి వద్ద కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. మహా మంగళహారతి నీరాజనంతో ఆలయ అర్చకులు అమ్మవారిని భక్తి ప్రపత్తులతో కొలిచారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ చేశారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు: సీఐ



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 26. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ హెచ్చరించారు. శుక్రవారం పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించిన అనంతరం సిఐ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వాహనాలు నడుపున వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఇల్లందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన సదస్సులు నిర్వహించడంతోపాటు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మద్యం ప్రియులు బహిరంగ ప్రదేశాల్లో మధ్యాన్ని సేవించవద్దని కోరారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై



తొలి సమయం, మణుగూరుసెప్టెంబర్, 26.మణుగూరు ఎస్ఐ రంజిత్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. డిఎస్పి విజయ్ కుమార్ వివరాల ప్రకారం ఎస్సై రంజిత్ ఓ కేసు కు సంబంధించి బెల్ మంజూరుకు రూ.40000 డిమాండ్ చేయగా బాదిత వ్యక్తి ఏసీబీని ఆశ్రయించారు. మెసేజ్ లీక్ కావడంతో నగదు తీసుకోవడానికి ఎస్ఐ అంగీకరించలేదు. ఆడియో, వీడియో క్లిప్స్ ఆధారంగా కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుంటున్నట్లు ఏసీబీ డిఎస్ పి విజయ్ కుమార్ చెప్పారు.

## చలో భద్రాచలం ధర్మ యుద్ధ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



తొలి సమయం, ఆళ్లపల్లిసెప్టెంబర్, 26.పెద్దూరు గ్రామంలో రెక్కల రామక్క గుడి వద్ద ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని చలో భద్రాచలం ధర్మ యుద్ధ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ చేయడం జరిగింది .ఆళ్లపల్లి మండలంలో ప్రతి గ్రామం నుండి యువకులు, మహిళలు, ప్రజాప్రతినిధులు, చలో భద్రాచలం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

## సుభాష్ నగర్ కరెంట్ ఆఫీస్ మహంకాళి యూత్ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల మహెూత్సవములు



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 26.ఇల్లందు మండలం, సుభాష్ నగర్ గ్రామపంచాయతీ. మహంకాళి యూత్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రుల మహెూత్సవాల ఐదవ రోజులో భాగంగా. ఐదు రకాల పూలు అయినా తంగేడు గునుగు చామంతి మందార గుమ్మడి పూలతో పేర్చి, ఈరోజు వాయానంగా పిండితో చేసిన అట్లను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, భక్తులు అందరూ కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు.27.06.2025న అన్నదాన కార్యక్రమం జరుగును కావున భక్తులందరూ వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించ రాగలరని మహంకాళి యూత్ కమిటీ సభ్యులు మణికంఠ ,గని ,శ్రీరామ్ ,నితీష్ ,గౌతమ్ ,వర్మ ,అను ,సాగర్ ,శరత్,మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ,నరసయ్య.

## పుట్టు పంచ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 26 ఖిల్లా ఘనపురం మండలం సోలిపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శానాయపల్లి రవీందర్ రెడ్డి గారి కుమారుల యొక్క పుట్టు పంచ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.మాజీ మంత్రి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి , మార్కెట్ మాజీ కమిటీ వైస్ చైర్మన్ టీనేటి బానేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పులేందర్ రెడ్డి, జాత్రు నాయక్, మాజీ సర్పంచులు, రామ్ రెడ్డి, పీన నాయక్ , శేఖర్ రెడ్డి, శ్రీను నాయక్, రాఘవేందర్ రెడ్డి, జయకర్ రెడ్డి , బెస్త గోపాల్, ఆంజనేయులు గౌడ్, బాల్ రెడ్డి , కరీం అంజిరెడ్డి ,రాజారెడ్డి, దేవరశెట్టి మహేష్, జగదీశ్వర్ రెడ్డి ,కేశవరెడ్డి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## : : రికార్డ్ స్థాయిలో వెండి ధర.. చుక్కలు చూపిస్తున్న బంగారం..!

ప్రపంచవ్యాప్తంగా బలహీనత ఉన్నప్పటికీ భారతదేశంలో పండుగ సీజన్, స్టాకిస్టుల కొనుగోళ్లు పెరగడం బంగారం, వెండి ధరలను బలోపేతం చేశాయని నిపుణులు భావిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, దేశీయ మార్కెట్లో బంగారం, వెండి మెరుస్తున్నప్పటికీ అంతర్జాతీయ మార్కెట్లో.. బులియన్ మార్కెట్ ఎన్నో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. పెట్టుబడిదారులు, వినియోగదారులు కొనుగోళ్లు చేయడం వల్ల వెండి, బంగారం ధరలు కొత్త గరిష్టాలకు చేరుకున్నాయి. వెండి కూడా రికార్డులను బద్దలు కొట్టింది. శుక్రవారం ఢిల్లీ మార్కెట్లో వెండి రూ.1,900 పెరిగి ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. బంగారం ధరలు కూడా పెరిగాయి. కిలో వెండి ధర రూ.1.43 లక్షలు:ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. వెండి ధరలు కిలోగ్రాముకు రూ.3,000 పెరిగి రూ.1,43,000 కు చేరుకుంది. గతంలో గురువారం కిలోగ్రాముకు రూ.1,40,000 వద్ద ముగిసింది. నిరంతర పండుగ షాపింగ్, బలమైన పెట్టుబడిదారుల ఆసక్తి వెండిని రికార్డు స్థాయికి నెట్టాయి. అయితే హైదరాబాద్, కేరళ, చెన్నై రాష్ట్రాల్లో మాత్రం భారీగా ఉంది. రూ1.53 లక్షల వరకు ఉంది.బంగారం కూడా పెట్టుబడిదారులను నిరాశపరచడం లేదు. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం 10 గ్రాములకు రూ.400 పెరిగి ప్రస్తుతం రూ.1,14,880కి చేరుకుంది.

ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, దేశీయ మార్కెట్లో బంగారం, వెండి మెరుస్తున్నప్పటికీ అంతర్జాతీయ మార్కెట్లో అవి తగ్గుతున్నాయి. స్పాట్ బంగారం ఔన్సుకు 0.12 శాతం తగ్గి 3,744.75 డాలర్లకు చేరుకోగా, వెండి ఔన్సుకు 0.35 శాతం తగ్గి 45.03 డాలర్లకు చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా బలహీనత ఉన్నప్పటికీ భారతదేశంలో పండుగ సీజన్, స్టాకిస్టుల కొనుగోళ్లు పెరగడం బంగారం, వెండి ధరలను బలోపేతం చేశాయని నిపుణులు భావిస్తున్నారు.

# ఎస్టి కమిషన్ మెంబర్ ని కలిసిన తిలక్ నగర్ గ్రామపంచాయతీ వ్యవసాయ రైతులు, అఖిలపక్షం కమిటీ నాయకులు



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 26. హైదారాబాద్ దిల్ ఖుష్ గెస్ట్ హౌస్ లో నేషనల్ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ని కలిసిన జె కె ఒ సి విస్తరణలో భూములు కోల్పోతున్న విజయలక్ష్మి నగర్ తిలక్ నగర్ గ్రామ పంచాయితీ వ్యవసాయ రైతులు 21 ఫిట్ ఏరియా అఖిల పక్షం కమిటీ నాయకులు.హైదారాబాద్ లో

ఈ రోజు దిల్ ఖుష్ గెస్ట్ హౌస్ లో నేషనల్ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ని కలిసి జెకె ఓసి విస్తరణలో భూములు కోల్పోతున్న విజయలక్ష్మి నగర్ తిలక్ నగర్ గ్రామ పంచాయితీ వ్యవసాయ రైతులు మహాశక్తి ఆర్గనైజేషన్ మాలోత్ దిలీప్ కుమార్ ని ఆశ్రయించగా నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేశారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ 26-09-2025 న సింగరేణి యాజమాన్యం కు విచారణకు హాజరు కావాలి అని నోటీస్ ఇచ్చారు సింగరేణి యాజమాన్యం విఛరణకు హాజరు కాలేదు త్వరలోనే రెవిన్యూ మరియు సింగరేణి అధికారులను పిలిపించి రివ్యూ సమావేశం ఏర్పాటు చేస్తామని హుస్సేన్ నాయక్ గారు రైతులకు అఖిల పక్షం కమిటీ నాయకులు హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమములో విజయలక్ష్మి నగర్ మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, మాలోత్ దిలీప్, ఎట్టి హరికృష్ణ, వడ్ల శ్రీను, తేజవత్ లాలు, బానోత్ హరిసిన్, బానోత్ నరేష్, రాములు, శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు:సీఐ తాటిపాముల సురేష్

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 26. ఇల్లందు పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న బెల్టు షాపులు నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ హెచ్చరించారు. శుక్రవారం ఇల్లందు పోలీస్ స్టేషన్లో బెల్టు షాప్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాత్రి పది గంటల తరువాత బెల్టు షాపులను మూసివేయాలని సూచించారు. ముఖ్యంగా బెల్టు షాపులలో సిట్టింగ్ ఏర్పాటు చేయవద్దన్నారు. అదేవిదంగా బెల్టు షాపుల వద్ద ఘర్షణలు జరగవద్దని, అలా ఘర్షణలు జరిగితే బెల్ట్ షాప్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. బెల్ట్ షాపు నిర్వాహకులు మద్యం కోసం వచ్చే నిరుద్యోగులు, యువకుల వద్దనుండి వస్తువులను తనఖా పెట్టుకుని మద్యం ఇవ్వడం జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందని, అలాంటివి మరలా పునరావృతమై, వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బెల్ట్ షాపుల వద్దకు అనుమానిత వ్యక్తులుగా కనిపిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, ముఖ్యంగా గంజాయి సేవించి వచ్చే వారి వివరాలు సైతం పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు సూర్య, హసీనా, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విజయవంతంగా మెగా పేరెంట్స్ డే





తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 26 శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ మోజస్ వారు మాట్లాడుతూ కళాశాల లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతులు అదేవిధంగా ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు ఇవ్వడం జరుగుతుంది24 గంటలు మానసిక ఆరోగ్య హెల్ప్ లైన్ నెంబర్ 14416 హెల్ప్ కార్యక్రమం ద్వారా ధ్యానం, లైఫ్ స్కిల్స్, యాంటి డ్రగ్స్ పైన అవగాహన ఏర్పరచటం ,సైన్స్ విద్యార్థులకు ఫిజిక్స్ వాళ తరగతులు,ఆర్ట్స్ విద్యార్థులకు క్లాట్ తరగతులు సి ఏ తరగతులు ప్రభుత్వ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి గురించి , విద్యార్థుల కొరకు బస్ లేని గ్రామాలకు సొంత ఖర్చులతో ఆటో ఏర్పాటు చేయటం రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అధ్యాపక బృందం సొంత ఖర్చులతో మధ్యాహ్న కర్రీ కార్యక్రమం ఏర్పాటు చేయగా ,దాత సహాకారం తో విద్యార్థులకు సంవత్సరం మొత్తం భోజనం ఏర్పాటు చేయటం విద్యార్థుల గైర్హాజరు పై అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపి వారి ఇంటికి వెళ్ళి విద్యార్థులను ప్రోత్సహించటం వంటి అంశాలను తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి కూడా సూచనలు సలహాలు ఏమైనా సందేహాలు ఉంటే తెలుసుకొని ఇంకా కళాశాలను డెవలప్మెంట్ చేస్తామని ప్రిన్సిపాల్ మోజస్ మాట్లాడారు ఈ సమావేశంలో కళాశాల బోధన సిబ్బంది, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలక్టరేట్ లో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుక



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 26:శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరేట్లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, లు చిట్యాల ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ రావు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓపిడి మధుసూదన రాజు, డీఏవో విజయనిర్మల, హార్టికల్చర్ అధికారి మరియన్న, వెటర్నటీ జిల్లా అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, జిల్లా అధికారులు ప్రేమ్ కుమార్, వేముల సురేష్, దేశీ రామ్ నాయక్, శ్రీనివాసరావు, కృష్ణవేణి, కలెక్టరేట్, శ్రీమన్నారాయణ రెడ్డి, పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు రాఘవరెడ్డి, రజక సంఘం నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

దిన పత్రిక
తొలి సమయం
శనివారం 27 సెప్టెంబర్ 2025శు

## గ్యాస్ సిలిండర్ ప్రమాదం సంభవిస్తే రూ. 50 లక్షల బీమా లభిస్తుందని మీకు తెలుసా? నిబంధనలు ఇవే!



పరిహారం పొందడానికి ప్రమాదం జరిగిన వెంటనే మీరు గ్యాస్ పంపిణీ సంస్థ, బీమా సంస్థకు తెలియజేయాలి. మీరు ప్రమాద వివరాలు, వైద్య రికార్డులు, పోలీసు నివేదిక, ఇతర అవసరమైన పత్రాలను సమర్పించాలి. వీటన్నింటి ఆధారంగా మొత్తాన్ని.. నేడు వంట గ్యాస్ సిలిండర్లు లేని ఇళ్ళు లేవని అంటారు. అయితే, గ్యాస్ కనెక్షన్లు విస్తృతంగా ఉపయోగించడంతో దాని వల్ల జరిగే ప్రమాదాల సంఖ్య కూడా పెరిగింది. తరచుగా గ్యాస్ సిలిండర్ పేలుళ్ల కారణంగా ప్రాణాంతక ప్రమాదాలు సంభవిస్తాయి. అయితే అలాంటి ప్రమాదాలకు ఐదు లక్షల రూపాయల వరకు పరిహారం, బీమా ప్రయోజనాలను పొందవచ్చని చాలా మందికి తెలియదు. ప్రధాన లక్షణం ఏమిటంటే ఇంత పెద్ద మొత్తంలో పరిహారం ఒక్క పైసా కూడా ప్రీమియం చెల్లించకుండానే అందుతుంది. ఈ పథకం వినియోగదారులకు సురక్షితమైన గ్యాస్ వినియోగాన్ని నిర్ధారించడం, నష్టాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం కొన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవి ఏమిటో చూద్దాం.

గ్యాస్ కనెక్షన్ తీసుకున్నప్పటి నుండి కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ బీమా కవరేజ్ లభిస్తుంది. కానీ బీమా మొత్తాన్ని పొందడానికి మీరు కొన్ని విషయాలపై శ్రద్ధ వహించాలి. వీటిలో ముఖ్యమైనది సిలిండర్ల గడువు తేదీ. మీరు రీఫిల్ చేసిన సిలిండర్‌ను ఇంటికి తీసుకువచ్చినప్పుడు మీరు దాని గడువు తేదీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. గడువు తేదీ దాటిన సిలిండర్ ప్రమాదానికి గురైతే మీకు ఎటువంటి బీమా కవరేజ్ లభించదు. వేరొకరి పేరు మీద కనెక్షన్‌ను ఉపయోగిస్తున్నప్పుడు ప్రమాదం జరిగితే మీకు బీమా లభించదు.సిలిండర్ పేలి మరణిస్తే మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల వరకు బీమా మొత్తం లభిస్తుంది. ప్రమాదంలో గాయపడిన వారికి గాయం తీవ్రతను బట్టి రూ.5 లక్షల వరకు లభిస్తుంది. ఇంటికి లేదా ఇతర వస్తువులకు నష్టం జరిగితే దానిని అంచనా వేసి పరిహారం అందిస్తారు.

నిబంధనలు

పరిహారం పొందడానికి ప్రమాదం జరిగిన వెంటనే మీరు గ్యాస్ పంపిణీ సంస్థ, బీమా సంస్థకు తెలియజేయాలి. మీరు ప్రమాద వివరాలు, వైద్య రికార్డులు, పోలీసు నివేదిక, ఇతర అవసరమైన పత్రాలను సమర్పించాలి. వీటన్నింటి ఆధారంగా మొత్తాన్ని అంచనా వేస్తారు. గ్యాస్ కంపెనీ ఈ మొత్తాన్ని పంపిణీదారునికి చెల్లిస్తుంది. వారు కస్టమర్‌కు కూడా చెల్లిస్తారు. అన్ని పత్రాలను సమర్పించినట్లయితే మీకు గరిష్టంగా ఆరు నెలల్లోపు డబ్బు లభిస్తుంది.

## తోటకూర.. అన్ని రుచుల కలిపిన ఆకు కూరని ఎలా సాగు చేయాలి?

మన రాష్ట్రంలో ఆకు కూరలన్నీ కలిపి ప్రస్తుతం సుమారుగా 16,740 ఎకరాలలో సాగుచేయబడి, 36,823 టన్నుల దిగుబడినిస్తున్నాయి. ఆకు కూరలు సమీకృత పోషకాహారంలో చాలా ముఖ్యమైన భాగం. ఇందులో ఎక్కువ లవణాలు, విటమిన్లు, ప్రోటీన్లు ఉన్నాయి.మనం పండించే ఆకుకూరల్లో తోటకూర ముఖ్యమైనది. ఎలాంటి పరిస్థితుల్లో పెంచటానికి అనువైనది. శీతాకాలంలో ఉష్ణోగ్రత 15 సెల్సియస్ కంటే తక్కువ ఉంటే పెరుగుదల సరిగా ఉండదు.ఇసుకతో కూడిన గరప నేలలు అనుకూలం. ఉదజని సూచి 6.0 - 7.0 ఉన్న నేలలు అనుకూలం.

నీరు నిలిచే బంకమట్టి నేలలు, ఇసుక నేలలు పనికిరావు. నేలను 4 - 5 సార్లు బాగా దుక్కిదున్నాలి. ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువును వేయాలి. మళ్ళను బాగా చదునుగా చేసుకోవాలి.తోటకూరని ఎక్కువగా వర్షాకాలం అయితే జూన్ నుండి అక్టోబరు నెలలో సాగు చేస్తారు. వేసవికాలంలో మే నెలలో సాగు చేస్తే మంచి దిగుబడి వస్తుంది. ఎకరాకు 800 గ్రాముల విత్తనం అవసరమవుతుంది. విత్తనం వేసేటప్పుడు 10 రెట్లు సన్నటి ఇసుకతో కలిపి వేయాలి. నారుమడిలో పోసుకొని కూడా 20 సెం.మీ. దూరంలో నాటుకోవచ్చు. ఈ విధంగా చేస్తే 1 కిలో విత్తనం సరిపోతుంది. విత్తనం వెదజల్లితే ఎకరాకు 2 కిలోల విత్తనం కావాలి.

**తోటకూర రకాలు:**

ఆర్.ఎన్.ఎ. 1: ఆకులు, కాండం లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఈ రకంలో విటమిన్ 'ఎ','సి'లు అధికంగా ఉండటంతో పాటు కాండం కూడా పీచు లేకుండా చాలా మృదువుగా ఉండి, రుచికరంగా ఉంటుంది. నెలరోజుల్లో ఒక ఎకరాకు 6-7 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. మొదటి కోత విత్తిన 15-20 రోజులకు వస్తుంది. కోత తరువాత బాగా శాఖలు విస్తరిస్తాయి. నీటి ఎద్దడి, తెల్ల ఆకుమచ్చ తెగులును తట్టుకొని అధిక దిగుబడి నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాల్లో ఖరీఫ్, వేసవి కాలంలో పండించేందుకు అనువైనది. ఆకులు,కాండం లావుగా ఉండి కండ కలిగి ఉంటాయి. ఒక ఎకరానికి 3- 3.5 టన్నుల దిగుబడిని 25 రోజులలో ఇస్తుంది. ఆకులు వెడల్పుగా ముదురు ఆకుపచ్చ రంగుతో ఉంటాయి. విత్తనాలు చిన్నవిగా, నల్లగా ఉంటాయి.

ఆకులు కోలగ, ముదురు ఆకుపచ్చ రంగులో పొడవుగా ఉంటాయి. కాండం లేతగ, మృదువుగా ఉంటుంది. విత్తిన 30 రోజులకు కోతకు వస్తుంది. కాండం కూడ కూరగా పనికి వస్తుంది. ఎకరాకు 4-5 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. విత్తనాలు పెద్దవిగా, నల్లగా ఉంటాయి. మొక్కలు పొట్టిగా, ఆకులు చిన్నవిగా ఉంటాయి.

**సిరికూర :**

మొక్కలు పొట్టిగ, ఆకులు చిన్నవిగ ఉంటాయి. కాండం, వేరు కలిసే చోట గులాబిరంగులో ఉంటుంది. నాటిన 25 రోజులకు లేత మొక్కలను కాండంతో సహా కూరగా వాడుకొనవచ్చు. ఈ రకాలే కాకుండా పూసాకీర్తి, పూసాకిరణ్, పూసాలాల్ చౌలై, అక్క అర్క అరుణ రకాలను కూడా రైతులు సాగు చేస్తున్నారు. ఎకరాకు 20 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ ల నిచ్చే ఎరువులను వేసి బాగా కలియదున్నాలి. కత్తిరింపులు తీసుకునే రకాలకు ఎకరాకు 30 కిలోల నత్రజనిని మూడు భాగాలుగా చేసి ప్రతి కత్తిరింపు తర్వాత నత్రజనిని వేసి నీరు పెట్టాలి.విత్తిన 15 %--% 20 రోజుల తర్వాత 20గ్రా యూరియా, ఒక లీటరు నీటికి, 20 పి.పి.యమ్ జిబ్బరెల్లిక్ ఆసిడ్ , ఒక లీటర్ నీటికి కలిపిన ద్రావణం పిచికారి చేస్తే అధిక లాభాలు వస్తాయి. అంతేకాక 25% నత్రజని ఆదా అవుతుంది. కలుపు నివారణకు ఎకరాకు డ్యుయల్ మందును తేలిక నేలలకు ఒక లీటరు లేదా బరువు నేలలకు 1.5 లీ. చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని విత్తినలు నాటిన 24 - 48 గంటలలో భూమిపై పిచికారి చేయాలి. భూమిలో తేమను బట్టి 7 - 10 రోజుల వ్యవధితో నీరు కట్టాలి. వేసవిలో ప్రతి 5 - 6 రోజులకు ఒక తడిని ఇవ్వాలి.

ఆకుల అడుగు భాగాన తెల్లటి బుడిపెల వంటివి ఏర్పడతాయి. ఆకు పైభాగాన లేత పసుపు రంగు మచ్చలు ఏర్పడి, పండుబారి ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి పిచికారి చేయాలి. ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా చూడాలి.

చిన్న, పెద్ద పురుగులు ఆకులను కొరికి వేయడం వలన ఆకులు పనికి రాకుండా పోవడమేగాక, మార్కెట్ లో సరైన రేటురాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిచికారి చేసిన తర్వాత కనీసం 10 రోజుల వ్యవధి ఇచ్చి ఆకుకోయాలి. కోత రకాలలో విత్తిన 25 రోజులకు మొదటి సారిగా తరువాత ప్రతి వారం నుండి 10 రోజులకు ఒక కోత చొప్పున 90 రోజులలో 4 %--% 5 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. మొక్కను వేర్లతో సహా పీకి కట్టలు కట్టే రకాలలో 3 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

## పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ జన్మదిన వేడుకలు

తొలి సమయం కొత్తగూడెం సెప్టెంబర్ 26: రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీకటి కార్తీక్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్తీక్ ను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాసరెడ్డి ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం తదితరులు మాట్లాడుతు తెలంగాణ ఉద్యమ నేపథ్యంతో అంచలంచెలుగా ఎరిగి ఉమ్మడి జిల్లా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, పోస్ట్ ఆఫీస్ వాసు, తలుగు అనిల్, కున్సోత్ కిషన్, పూనెం శ్రీను, కసనబోయిన లక్ష్మణ్, జానీ భాయ్, మహిళా నాయకులు వాణి రెడ్డి, హైమవతి, జోగు రమాదేవి, సంధ్య ఐవైసి నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి గులాం మతిన్, పవన్, రామ్మూర్తి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



## జీవితమే కాదు..దేహము కూడా ప్రజాసేవకే అంకితమిచ్చిన కామ్రేడ్ పుట్ట వరలక్ష్మి.సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి

తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 26 సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పుట్ట ఆంజనేయులు గారి సతీమణి పుట్ట వరలక్ష్మి గారి అకాల మరణం పార్టీకి,తమ కుటుంబ సభ్యులకు తీరని లోటు

కామ్రేడ్ పుట్ట వరలక్ష్మి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తన శరీరమంతా వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దానం చేయాలనే గొప్ప నిర్ణయాన్ని సీపీఎం, వనపర్తి మెడికల్ కళాశాల వైద్య బృందం ప్రశంసించింది.

శుక్రవారం వరలక్ష్మి మృతదేహానికి సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ గారు,రాష్ట్ర నాయకత్వం,పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శులు, ప్రజాసంఘాల నేతలు తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల అనాటమీ డిపట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ డా"డేవిడ్,ఆయన బృందానికి పార్థివ దేహాన్ని అప్పగించారు.ఈ రకంగా అప్పగించడాన్ని మెడికల్ కళాశాల విద్యార్థులు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## సేంద్రియ వ్యవసాయంలో చెరుకు సాగు చేయడం ఎలా ?



నీటి సదుపాయం ఉన్న మెరక భూములు లేదా తోట భూములు అనువైనవి. తేమను పోషకాలను ఎక్కువగా నిలుపుకోలేని తెలికనేలలను సేంద్రియ పదార్థాలువేసి అభివృధి పరచి చెఱకు నాటు కోవాలి . సారహీనమైన, లోతు తక్కువ కలిగి నేల పైపోరా గట్టి పడే భూము లను లోతైన దుక్కిచేసి ఎకరాకు 1 టన్ను పొడిగా చేసిన వేరుసెనగ తొక్కలను లేక వారి ఊక వేసి అభివృద్ధి పరచుకోవాలి . పాల చౌడభూముల్లో చెఱకు నాటేటపుడు, ముందుగా లవణాలను మురుగు నీటి కలవ ద్వారా తిసివేయాలి. లవణ పరిమితి నేలలో సెంటి మీటరుకు 2 మీలీ మోస్ లకన్నా ఎక్కువ ఉండకూడదు. క్షారభుములకు జిప్సం వేసి అభివృధి పరచి నాటుకోవాలి రేగుర్ నేలలో నిజామాబాదు, చల్క భూముల్లో 45 సెం.మీ. వరకు లోతు దుక్కి చేస్తే వేళ్ళ వ్యాప్తి బాగా ఉంటుంది. పూత పూయని చెరుక చిగురు భాగంగాని, 7-8 నెలల వయస్సు గల లేవడి తోటల చెరుకును గాని మూడు కళ్ళ ముచ్చెలుగా కొట్టి విత్తనంగా వాడాలి . లేవడి తోటలను పెంచేందుకు ముదురు తోగుల నుంచి సేకరించిన గడలను మొదలు, చివర 1/3 భాగాలకు తీసివేసి మూడు కళ్ళ ముచ్చెలుగా చేసి, వేడి నీటిలో 52 సెల్సియస్ వద్ద 30 నిముషాలు లేదా తేమతో మిళితమైన వేడి గాలి 54 సెల్సియస్ వద్ద 4 గంటలు విత్తన శుద్ధి చేయాలి . వేడి నీటి విత్తన శుద్ధి ద్వారా కాటుక, గడ్డిదుబ్బ, ఆకుమాడు తేగుళ్ళను అరికట్టవచ్చు.

%కోస్తా ఆంధ్రాలో జనవరి %--% మార్చి మాసాల్లో, తెలంగాణాలోని ఎక్సాలి పంటను డిసంబర్ జనవరిలో ఆడాల్సి ఆగష్టు, సెప్టెంబర్లోను, రాయలసీమ ప్రాంతంలో జనవరి, ఫెబ్రవరిలోను నాటుకోవచ్చు. ముందుగా ఆడుటకు నవంబరు, జనవరి , మధ్యకాలంలో ఆడుటకు ఫెబ్రవరి %--% మార్చి, ఆలస్యంగా ఆడుటకు మార్చి లో అనువైన రకా నేలను 25-30 సెం .మీ లోతు వరకు ఇనుప నాగలితో దున్ని మెత్తటి దుక్కి చేయాలి 4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. చదును చేసిన తరవాత కాలువలను, బోదెలను రిడ్జర్ లేదా రెక్కల నాగలితో వేసుకోవాలి. కాలువ వెడల్పు 30 సెం .మీ లోతు 20 సెం మీ వుండాలి . చాళ్ళ మద్య స్వల్పకాలిక 80 సెం .మీ మద్యకాలిక రకాలకు 90 సెం .మీ ఆలస్యంగా వర్షాధారంగా నాటే చెఱకు కు 60 సెం.మీ ఎడం ఉండాలి.

పచ్చిరొట్ట ఎరువులు:

పొలంలో పైరు లేనపుడు పచ్చిరొట్ట పైర్లు జనుము, జీలుగ, పిల్లి పెసర పెంచుకొని 50 శాతము పుత దసలో ఉన్నపుడు భూమిలో కలియ దున్నాలి.

సేంద్రియ ఎరువులు:

4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. నత్రజని నందించే జీవన ఎరువులైన అజటోబాక్టర్ 2 కిలోలు ఎకరాకు లేదా అజోస్పైరిల్లం 4 కిలోలు ఎకరాకు 500 కిలోల పశువుల ఎరువులో కలిపి 2 దఫాలుగా నాటిన మూడవ రోజున సగభాగం నాటిన 45 వ రోజున మిగిలిన సగభాగాన్ని వేసుకోన్నట్లితే నత్రజని ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు తగ్గించుకోవచ్చు. అలాగే ఎకరాకు 4 కిలోల ఫాస్ఫో బాక్టీరియా ముచ్చెలు నాటిన తరువాత ఆరవ రోజున జివ తడి ఇచ్చేముందు వేసుకుంటే భాస్వరపు ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు ఆదా చేయవచ్చు.

పంట మొదటి నాలుగు నెలల్లో బాల్యదశ ఆరు రోజులకొకసారి, పక్వదశలో నవంబరు నుండి చెఱకు నరికే వరకు మూడు వారాలకొకసారి నీరు పెట్టాలి. బిందు సేద్యపద్ధతి అవలంభించడం వలన పరిమిత నీటి వనరులను పొదుపుగా వాడుకోవచ్చును జంట పాళ్ళ పద్ధతిలో 2.5లె3.5 చెరుకు సాగు చేసినప్పుడు, బిందు సేద్యపద్ధతి లో ఖర్చును తగిన్చుకోవచ్చును. నీటి ఎద్దడి పరిస్థితుల్లో చెరుకు నాటిన 3 వ రోజు ఎకరాకు 1.25 టన్నుల చొప్పున చెత్త కప్పటం ద్వారా భూమిలోని తేమ త్వరగా కోల్పోకుండా నివారించడంలో బాటు కలుపు, పీక పురుగుల ఉధృతి తగ్గించవచ్చు .

ఈ యూరియా, మ్యురేట్ ఆఫ్ పోటాష్ 2.5 శాతాన్ని పైరు మీద పిచికారి చేయాలి . చెరువుల క్రింద వర్షాధారంగా సాగుచేసినపుడు, చెఱకు తోటకు బాల్య దశలో మొదటి తడిపెట్టిన 30 రోజులకు రెండవ తడిని పెట్టడం మంచిది వర్షాకాలంలో తోటల్లో నీరు నిల్వకుండా చూడాలి. మురుగునీటి కాల్వల ద్వారా గాని, నత్తగుల్ల లేదా ఆర్కిమెడిస్ సు ద్వారా నీటిని త్వరగా తీసివేయాలి. సాగునిటిలో లవణాల సాంద్రత అధికంగా ఉన్నపుడు 2 మి.ల్లీ మోస్లు సెం.మీ.కు, సోడియం కార్బోనేట్ అవశేషం

దిన పత్రిక తొలి సమయం

# కేన్సర్‌కు దూరంగా ఉండండి



**నన్ను తాగితే పోతారు.. తాగకండి అని సిగరెట్ పెట్టెల మీద రాసి ఉన్నా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 కోట్ల మంది ప్రజలు సిగరెట్లను తాగుతున్నారు. దీంతో చాలా మంది ఊపిరితిత్తుల కేన్సర్, ఇతర వ్యాధులబారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఊపిరితిత్తుల సమస్యలతో మరణించే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. పొగ తాగడం వల్లే ఊపిరితిత్తుల కేన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని అమెరికన్ లంగ్ అసోసియేషన్ కూడా వెల్లడించింది. సిగరెట్ తాగేవారికే కాకుండా సెకండ్ హ్యాండ్ స్మోకర్స్ (సిగరెట్ తాగేవారి సమీపంలో ఉండి ఆ సిగరెట్ పొగ పీల్చుకునేవారు)కు కూడా కేన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని స్పష్టం చేసింది. మరి ఊపిరితిత్తుల పనితీరు ఏమిటి, వాటికి వచ్చే సమస్యలేమిటి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే మంచిది, ఏయే అలవాట్లకు దూరంగా ఉండాలి.. తదితర అంశాలను విపులంగా తెలుసుకుందాం..**

### అత్యంత కీలకం ఇవే..

మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో ఊపిరితిత్తులు ఒకటి. స్పాంజిల్లా ఉండే ఈ ఊపిరితిత్తులు గాలిలోంచి ఆక్సిజన్ ను సేకరించి.. శరీరానికి అందిస్తాయి. అదే సమయంలో శరీరంలో ఉత్పత్తయ్యే కార్బన్ డయాక్సైడ్, ఇతర ఉత్పన్నాలను గాలిలోకి విడుదల చేస్తాయి. మనిషి జీవింత ఉన్నంతకాలం ఈ ప్రక్రియ నిరంతరాయంగా సాగుతూనే ఉంటుంది. రెండు నిమిషాల పాటు ఊపిరితిత్తులు పనిచేయకపోతే మరణం సంభవిస్తుంది. అంతటి కీలకమైన ఊపిరితిత్తులకు పలు రకాల ఇన్ఫెక్షన్లు, పొగతాగడం వంటి అలవాట్లు, గాలికాలుష్యం వంటివాటి కారణంగా వ్యాధులు వస్తాయి. అందువల్ల మనం చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తే.. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవచ్చు.

### చాలా క్లిష్టమైన పనితీరు..

అమెరికన్ లంగ్ అసోసియేషన్ ప్రకారం, పెద్దవారు నిమిషానికి 15 నుంచి 20 సార్లు, రోజులో 20,000 సార్లు ఊపిరి తీసుకుంటారు. పెద్దవారిలో కంటే పిల్లల్లో ఊపిరి తీసుకునే వేగం ఎక్కువగా ఉంటుంది. వారు నిమిషానికి 40 సార్లు గాలి పీల్చుకుని, వదిలేస్తారు. పెద్దవారిలో సగటు శ్వాస రేటు నిమిషానికి 12 నుంచి 16 సార్లుగా ఉంటుంది. శరీరం అస్వస్థతకు గుర్రైనా, ఇతర వ్యాధులేమైనా ఉన్నా.. ఈ శ్వాస తీసుకునే వేగంలో మార్పులు ఏర్పడుతుంటాయి. వాస్తవానికి శ్వాసక్రియ చెప్పుకోవడానికి చాలా సులువుగానే అనిపిస్తున్నప్పటికీ అది ఎంతో క్లిష్టమైన ప్రక్రియ.

కుడి ఊపిరితిత్తి మూడు భాగాలుగా, ఎడమ ఊపిరితిత్తి రెండు భాగాలుగా విభజించబడి ఉంటాయి. వాటిని తమ్మెలుగా అంటారు. మనం గాలి పీల్చుకున్నప్పుడు అవి ఉబ్బి.. గాలి వదిలినప్పుడు తిరిగి యథాస్థితికి వస్తాయి. శ్వాస తీసుకున్నప్పుడు ముక్కు నుంచి శ్వాస నాళం ద్వారా గాలి ఊపిరితిత్తుల్లోకి వెళుతుంది. ఊపిరితిత్తుల్లో శ్వాస నాళికలు ఉంటాయి. వాటిని బ్రోంకియొల్స్ లేదా వాయు గదులుగా పిలుస్తారు. మొత్తంగా మన ఊపిరితిత్తుల్లో సుమారు 4.80 కోట్ల (480 మిలియన్స్) వాయు గదులు ఉంటాయి. ఈ వాయు గదులకు కేశనాళికల (అత్యంత సన్నని రక్త నాళాల) ద్వారా రక్తం సరఫరా అవుతుంది.

మనం గాలిని లోపలికి పీల్చుకున్నప్పుడు అది ఈ వాయుగదుల్లోకి చేరుతుంది. అక్కడ రక్తంలోని కార్బన్ డయాక్సైడ్ గాలిలోకి.. గాలిలోని ఆక్సిజన్ రక్తంలోకి మార్పిడి అవుతుంది. అనంతరం ఊపిరితిత్తుల్లోని గాలి నిశ్వాస ద్వారా బయటకు వెళ్లిపోతుంది. వాయుగదుల్లో ఆక్సిజన్ నిండిన రక్తం గుండెకు చేరుతుంది. అక్కడి నుంచి శరీరంలోని వివిధ అవయవాలకు పంప్ అవుతుంది. నిరంతరంగా జరుగుతూనే ఉండే ఈ ప్రక్రియనే శ్వాసక్రియగా పేర్కొంటాం.

### జాగ్రత్తలు చేపట్టకపోతే ఎన్నో సమస్యలు

మానవ శరీరంలో ప్రతి అవయవానికి సంబంధించి వ్యాధులు, ఇతర సమస్యలు తలెత్తిన తరహాలోనే ఊపిరితిత్తులకు సంబంధించి కూడా పలు రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఇవి జన్యు సంబంధితమైనవి, శరీర నిర్మాణ లోపాలతో సమస్యలు కావొచ్చు, పొగతాగడం వంటి అనారోగ్యకరమైన అలవాట్లు, బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల కారణంగా ఏర్పడే ఇబ్బందులు వంటివి కూడా కావొచ్చు. ఇటీవలి కాలంలో ఆస్తమా, ఊపిరితిత్తుల కేన్సర్లు, ఇన్ఫెక్షన్లు, క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. మనం తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అలాంటి సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చు.

### విజృంభిస్తున్న ఆస్తమా..

ఇటీవలి కాలంలో ఆస్తమా బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. దీని బారిన పడడానికి ఎన్నో రకాల కారణాలు ఉన్నాయి. ఆస్తమా బారినపడిన వారి ఊపిరితిత్తుల్లోని వాయు మార్గాలు ఎర్రబడి కుచించుకుపోతాయి. దాంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. విపరీతమైన దగ్గు, ఛాతీలో నొప్పి వంటివి తలెత్తుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఆస్తమాతో కోట్ల మంది బాధపడుతున్నారని.. ఒక్క అమెరికాలోనే సుమారు 25 లక్షల మంది ఆస్తమా బాధితులు ఉన్నారని శాస్త్రవేత్తల అధ్యయనంలో వెల్లడైంది. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా 70 లక్షల మంది పిల్లలు ఆస్తమాతో బాధపడుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇక భారతదేశంలోనూ చిన్న పిల్లల్లో పది శాతం మంది వరకు ఏదో ఒక స్థాయిలో ఆస్తమా బారిన పడుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో విటమిన్–డీ తక్కువగా ఉంటే ఆస్తమా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

సరైన కారణాలు తెలియకపోయినప్పటికి ఉబ్బసం వల్ల ఆస్తమా వచ్చే అవకాశాలు ఎక్కువ. శిశువుల్లో జన్యు లోపం వల్ల కూడా ఇది సంభవించవచ్చు. వేర్వేరు వ్యక్తులకు ఆస్తమా రావడానికి వేర్వేరు కారణాలు ఉంటాయి. అందువల్ల ఆస్తమాతో బాధపడుతున్నవారు తమ సమస్య ఏమిటన్నది కచ్చితంగా తెలుసుకుని చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది.

తరచూ జలుబు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతుంటే అది ఆస్తమా అయి ఉండవచ్చని ప్రాథమికంగా భావించవచ్చు. దీనిని వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.

ఊబకాయం, శరీరంలో అధిక కొవ్వుతో బాధపడుతున్న వారు తొందరగా ఆస్తమా బారిన పడే అవకాశాలు ఎక్కువ. ఆస్తమా సమస్యను పూర్తిగా నివారించగలిగే మందులు, చికిత్సా పద్ధతులేవీ ప్రస్తుతం అందుబాటులో లేవు. జాగ్రత్తలు మాత్రమే నివారణకు తోడ్పడతాయి. ఆస్తమా వస్తే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. అయితే చిన్న పిల్లల్లో వచ్చే కొన్నిరకాల స్వల్పస్థాయి ఆస్తమాలకు మాత్రం తగిన చికిత్స తీసుకుంటే.. వారు పెద్దయ్యే కొద్దీ ఆస్తమా పూర్తిగా తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయి. అయితే వారు విపరీతమైన చలికి గురికావడం, దుమ్ము, కాలుష్యం వంటివాటికి దూరంగా ఉండడం అవసరం.

### ఊపిరితిత్తుల కేన్సర్..

ఇటీవలి కాలంలో ఊపిరితిత్తుల కేన్సర్లు పెరిగిపోతున్నాయి. పొగతాగే అల వాటుకు తోడు విపరీతంగా దుమ్మూ, ధూళితో కూడిన పరి సరాల్లో ఉండేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నారు.

స్త్రీలలో కంటే పురుషుల్లో కేన్సర్ ఎక్కువగా కనిపిస్తున్నట్లు అమెరికాలోని మేయో క్లినిక్ శాస్త్రవేత్తలు గుర్తించారు. అమెరికాలో ఊపిరితిత్తుల కేన్సర్ విజ ృంభణపై వారు పరిశోధన చేశారు. ఇదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఊపిరితిత్తుల కేన్సర్లు, రావడానికి కారణమైన అధ్యయనాలను పరిశీలించి క్రోడీకరించారు. పొగతాగే అలవాటు, ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలు వంటి పొగ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పనిచేసేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నట్లు తేల్చారు. ఈ కేన్సర్ బారిన పడితే దగ్గుతున్నప్పుడు నోట్లో నుంచి రక్తం రావడం, ఛాతీ నొప్పి, బరువు తగ్గడం, తల నొప్పి, ఎముకల నొప్పి, గొంతు నొప్పి వంటివి కనిపిస్తాయి. వీటితోపాటు దీర్ఘకాలంగా దగ్గు ఉండడం, శ్వాస తీసుకోవడం, వదలడంలో ఇబ్బందిగా ఉండడం, ఆకలి మందగిం చడం, గొంతు బొంగురు పోవడం, అలసట, బలహీనంగా తయారవడం, ఏదైనా తినేటప్పుడు మింగడానికి కష్టమవడం వంటి లక్షణాలు ఉంటాయి.

### ఈ కేన్సర్లు మూడు రకాలు.. ఎన్నో కారణాలు...

ఊపిరితిత్తుల కేన్సర్ ను పల్మనరీ కార్సినోమా అని కూడా అంటారు. ముఖ్యంగా మూడు రకాల ఊపిరితిత్తుల కేన్సర్లు ఉన్నాయి. ఒకటి స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎస్ సీఎల్ సీ), రెండోది నాన్–స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎన్ఎస్ సీఎల్ సీ), మూడోది మాలిగ్నెంట్ మేసోథెలియోమో కేన్సర్. ఇందులో స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ ఎక్కువగా వస్తుంది. మాలిగ్నెంట్ మేసోథెలియోమో కేన్సర్ చాలా అరుదుగా వస్తుంది. ఊపిరితిత్తుల కేన్సర్ కు ప్రధాన కారణం పొగతాగే అలవాటే. ముఖ్యంగా చైన్ స్మోకర్లు, బీడీలు వంటివి తాగేవారికి ప్రమాదం ఎక్కువ.

ఇంట్లో పొగతాగే వారి నుంచి పొగతాగని వారికి (సెకండ్ హ్యాండ్ స్మోకింగ్) దాని ప్రభావం పడే అవకాశాలు ఎక్కువ. అలాంటిచోట పొగతాగని వారికి కూడా కేన్సర్ రావడానికి 20 నుంచి 30 శాతం అవకాశాలు ఉంటాయి.

గాలి కాలుష్యం కారణంగా కూడా కేన్సర్ వచ్చే ముప్పు ఎక్కువ. ముఖ్యంగా దుమ్ము, ధూళి, విష రసాయనాలు ఎక్కువగా ఉండే చోట నివసించేవారికి, అలాంటి చోట పనిచేసేవారికి కేన్సర్ వస్తుంది.

అమెరికా నేషనల్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ (ఎన్ సీఐ) అధ్యయనం ప్రకారం.. కుటుంబంలో ఎవరికైనా కేన్సర్ ఉంటే తర్వాత జనరేషన్ కు కూడా వచ్చే అవకాశం ఉంది.

### నివారణ, చికిత్స మార్గం

వ్యాధి తీవ్రతను బట్టి కేన్సర్ కు వివిధ దశల్లో చికిత్సను అందిస్తారు. – శస్త్రచికిత్స సమయంలో కేన్సర్ సోకిన కణజాలాన్ని తొలగిస్తారు. ఒకవేళ తీవ్రత ఎక్కువగా ఉంటే కేన్సర్ సోకిన ఊపిరితిత్తి భాగాన్ని పూర్తిగా తొలగిస్తారు. కీమోథెరపీ చికిత్స కూడా ఉంటుంది. కొన్ని రకాల ఔషధాలను ఉపయోగించి కేన్సర్ కణాలను చంపుతారు. దీన్ని ఇంజక్షన్ రూపంలో ఇస్తారు. దీనికారణంగా శరీరం మొత్తం రసాయన ఔషధాల ప్రభావానికి గురవుతుంది. రేడియేషన్ అనేది కేన్సర్ కణాలను చంపడానికి ఉపయోగించే పవర్ ఫుల్ పక్రియ. కేన్సర్ సోకిన భాగాలకు నేరుగా రేడియేషన్ కిరణాలను పంపించి.. కేన్సర్ కణాలు నాశనమయ్యేలా చేస్తారు. ఇది కాస్త క్లిష్టమైన ప్రక్రియ. టార్గెటెడ్ డ్రగ్ థెరపీ అని కొత్త రకం కేన్సర్ చికిత్సను ఇటీవల శాస్త్రవేత్తలు అభివ ృద్ధి చేశారు. దీనిలో నేరుగా కేన్సర్ కణాలను లక్ష్యంగా చేసుకుని పనిచేసే ఔషధాలను శరీరంలోకి ఎక్కిస్తారు. ఈ తరహా చికిత్స కేన్సర్ కణాలను నాశనం చేయడంతోపాటు కొత్తగా కేన్సర్ కణాలు ఏర్పడకుండా నియంత్రిస్తుంది.

### సీవోపీడీ..

ఊపిరితిత్తుల్లో వచ్చే దీర్ఘకాలిక వ్యాధిని క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీస్ (సీవోపీడీ) అంటారు. ఊపిరితిత్తుల క్షీణత కారణంగా ఇది సంభవిస్తుంది. వాయు నాళాలు, వాయు గోళాల (గదులు) వాపు వ్యాధులను సీవోపీడీలుగా గుర్తిస్తారు. సీవోపీడీ మరణాల్లో దాదాపు 80 శాతం నుంచి 90 శాతం మంది పొగతాగడం కారణంగానే సంభవిస్తున్నట్లు అమెరికన్ కేన్సర్ సొసైటీ పేర్కొంది. తొలిదశలోనే ఈ సమస్యను గుర్తిస్తే.. ఔషధాలు, తగిన జాగ్రత్తల ద్వారా నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఈ వ్యాధి ముదిరితే ఒక్కోసారి ఊపిరితిత్తుల మార్పిడి చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం ఉండదని వైద్యులు తెలిపారు. అమెరికాలో సీవోపీడీ వ్యాధితో దాదాపు కోటి మంది బాధపడుతున్నట్లు అంచనా.

### ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్లు..

ఊపిరితిత్తులకు సంబంధించిన న్యుమోనియా వంటి అంటు వ్యాధులు సాధారణంగా వైరస్ వల్ల సంభవిస్తాయి. అంతేకాకుండా శిలీంధ్రాలు, బ్యాక్టీరియా వల్ల కూడా ఊపిరితిత్తుల్లో ఇన్ ఫెక్షన్ రావచ్చు అని ఒహియో స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు. దీని లక్షణాలు లింఫ్ గ్రంథుల వాపు, దగ్గులో రక్తం రావడం, నిరంతర జ్వరం వంటి ఇతర లక్షణాలు ఉంటాయి. అధిక బరువు కూడా ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని పేర్కొన్నారు. బరువు అధికంగా ఉండటం వల్ల శ్వాస తీసుకోవడానికి ఎక్కువ శక్తి అవసరమవుతుందన్నారు.

## విటమిన్ బి6 మనకు ఎందుకు అవసరమంటే..?



మన శరీరానికి అవసరమైన అనేక ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి6 కూడా ఒకటి. దీన్నే పైరిడాక్సిన్ అని కూడా పిలుస్తారు. ఇది నీటిలో కరిగే విటమిన్. మన శరీరంలో అనేక పనులకు ఈ విటమిన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ప్రోటీన్లు, ఫ్యాట్స్, కార్బొహైడ్రేట్ల మెటబాలిజంకు, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి విటమిన్ బి6 ఎంతో అవసరం ఉంటుంది. అయితే ఈ విటమిన్‌ను మన శరీరం స్వతహాగా తయారు చేసుకోలేదు. కనుక ఆహార పదార్థాల ద్వారానే మనం దీన్ని పొందాల్సి ఉంటుంది. ఇక విటమిన్ బి6 మనకు తగినంతగా లభించకపోతే పలు అనారోగ్య సమస్యలు వస్తాయి. చర్మంపై దద్దుర్లు వస్తాయి. పెదవులు పగులుతాయి. నాలుక, నోటి పూత వస్తుంది. డిప్రెషన్‌తో ఉంటారు. రోగ నిరోధక వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. నిస్సత్తువగా, అలసిపోయినట్లుగా ఫీలవుతారు. చేతులు, పాదాల్లో గుండు పిన్నులతో గుచ్చినట్లు అనిపిస్తుంది. కొందరికి ఫిట్స్ కూడా వస్తాయి. అయితే విటమిన్ బి6 ఉన్న ఆహార పదార్థాలను తరచూ తీసుకుంటే పైన చెప్పిన అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

విటమిన్ బి6 మనకు ఎక్కువగా చేపలు, పిస్తాపప్పు, అరటిపండ్లు, అవకాడోలు, చికెన్, మటన్ లివర్, పాలకూర తదితర ఆహారాల్లో లభిస్తుంది. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా విటమిన్ బి6 లోపం రాకుండా చూసుకోవచ్చు. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్, కంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.

## ఏడాది వరకు మృతదేహంలో కదలికలుంటాయా..?



సాధారణంగా మనిషి చనిపోయాక మ ృతదేహం కదలకుండా ఉండిపోతుంది. అవయవాలన్నీ క్రియారహితం అయి మానవ అస్థిపంజరం నిశ్చేష్ట స్థితిలోకి వెళ్లిపోతుంది. ఇది అందరికి తెలిసిన విషయమే. అయితే మనిషి చనిపోయాక మ ృతదేహం విశ్రాంతదశలో ఉండకుండా కదలికలు ఉంటాయట. చనిపోయిన తర్వాత మ ృతదేహంలో సుమారు ఏడాది వరకు కదలికల ఉంటాయని ఆస్ట్రేలియాకు చెందిన సీక్యూ యూనివర్సిటీ క్రిమినాలజీ విభాగం గ్రాడ్యుయేట్ ఎలిసోన్ విల్సన్ అంటున్నారు. సుమారు 17 నెలల వరకు మానవ మ ృతదేహంలో ఏర్పడుతున్న కదలికలకు సంబంధించిన ఫొటోలను తీశారు. ఆ ఫొటోలపై అధ్యయనం జరిపిన అనంతరం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నారు. చనిపోయినపుడు దగ్గరగా ముడుచుకున్న చేతులు క్రమక్రమంగా మళ్లీ బయటకు రావడాన్ని తాము జరిపిన ఓ అధ్యయనంలో గమనించామని విల్సన్ చెప్పారు. దీనికి సంబంధించిన అధ్యయనాల కోసం విల్సన్ ప్రతీ నెల కైర్న్ నుంచి సిడ్నీకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లొచ్చేవారట.

70 మ ృతదేహాల్లో ఎంపిక చేయబడిన ఓ శవాన్ని ఆస్ట్రేలియన్ ఫెసిలిటీ ఫర్ టఫోనొమిక్ ఎక్స్ పరిమెంటల్ రీసెర్చ్ (ఆఫ్టర్) సెంటర్ లో ప్రత్యేకంగా నిల్వ ఉంచారు. ఈ సెంటర్ సిడ్నీ ఔటర్ ప్రాంతంలోని ఫారెస్ట్ లో ఉంటుంది. పోస్టుమార్టం సంబంధించిన అధ్యయనాలు, పరిశోధనలు ఆఫ్టర్ లో జరుగుతుంటాయి. చనిపోయిన సమయం నుంచి డెత్ లాప్స్ కెమెరాల సాయంతో విల్సన్ ఆమె సహచరులు మానవ మ ృతదేహంలో ఎలాంటి కదలికలున్నాయని నమోదు చేశారట. పోస్టుమార్టం సమయంలో సునిశిత పరిశీలన మరణానికి సంబంధించిన తప్పుడు కారణాలు, నేర ద ృశ్యాలను తప్పుదోవ పట్టించకుండా ఉపకరిస్తాయని తెలుసుకున్నట్లు చెప్పారు. మనిషి చనిపోయిన తర్వాత శరీరం కదలిక లేకుండా ఉండటం గురించి తెలుసుకోవాలని తనకు చిన్నప్పటి నుంచి ఆసక్తికరంగా ఉండేదని ఎలిసోన్ విల్సన్ అన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101